పేదలకు మెరుగైన వైద్యసేవలే లక్ష్యం

ఎమ్మెల్యే నవాజ్‌బాషా



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మెడికల్ కిట్లను అందిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. బుధవారం పట్టణంలోని 21వ వార్డు దక్నీపేట, 10వ వార్డు నిమ్మనపల్లె రోడ్డు సచివాలయాల పరిధిలో మున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాల, ప్రభుత్వబాలికల ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవాజ్‌బాషాకు మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, కౌన్సిలర్ సుగుణ, ఆంజనేయులు ఘనస్వాగతం పలికారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఉచిత మందుల పంపిణీ, బీపీ, షుగర్, కంటిపరీక్షలు ఎంతమందికి చేశారు. డాక్టర్లు ఎవరెవరు హాజరయ్యారనే వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను, జగనన్న పాలనను ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించేందుకు ప్రయత్నిస్తున్నాయని, ఇది మనందరికీ గర్వకారణమన్నారు. 30 ఏళ్ల అనుభవం, 14 ఏళ్లు ముఖ్యమంత్రినని చెప్పుకునే ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు తన పాలనలో ఇలాంటి పథకాలు ప్రజలకు అందించాలనే ఆలోచన ఎందుకు రాలేదన్నారు. మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ, 108, 104 పథకాలతో పేదవాడి ఆరోగ్యానికి అండగా నిలిస్తే, ఆయన తనయుడిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వాటిని మరింత మెరుగుపరిచి కార్పొరేట్ వైద్యాన్ని ప్రజల ఇంటివద్దకే చేరుస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల, డిప్యూటీ డీఎం హెచ్‌ఓ లక్ష్మీ, ఏఈ బండపల్లిశిరీషా, కౌన్సిలర్లు ఆర్.వి.శివారెడ్డి, మేస్త్రీశ్రీనివాసులు, ఎస్వీ.రమణ, పాల్‌చంద్రశేఖర్, రేణుక, వసీం, రాజేష్, ఈశ్వర్‌నాయక్, రామిశెట్టిశివయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు గుండ్లూరు రఫీ, షరీఫ్, రహీం, పసుపురవి, వినుతాభాయి, జేసీఎస్ కన్వీనర్ బావాజీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ప్రదాత సీఎం జగన్

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



ప్రభుత్వ సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే చింతల తదితరులు

కలికిరి : పేదల అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పథకాల ప్రదాతగా పేరొందారని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం కలికిరి–2 గ్రామ సచివాలయం పరిధిలోని క్రాస్ రోడ్డు, సిద్ధార్థ పాఠశాల ఏరియా, పోలీస్ స్టేషన్ ఎదురుగా ప్రాంతాల్లో ఆయన ఇంటింటికి పర్యటించారు. ప్రభుత్వం నుంచి ప్రతి ఇంటికి అందిన లబ్ధి వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను అందజే శారు. అలాగే ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు, వలంటీర్లు నిర్వహిస్తున్న బాధ్యతలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఆయన మాట్లాడుతూ ప్రతి వలంటీరు తమ పరిధిలోని ప్రజలకు ఏఏ పథకాలకు అర్హత వర్తిస్తుందో తెలుసుకుని లబ్ధి చేకూరేలా చూడాలని ఆదేశించారు. ఏ కుటుంబంలోనూ అర్హత ఉండి సంక్షేమ ఆగకూడదన్న సీఎం లక్ష్యానికి కట్టుబడి వలంటీర్లు విధులు నిర్వహించాలన్నారు. ఇంటి పట్టాలు, డ్రైనేజీ కాలువలు, సిమెంటు రోడ్డు, విద్యుత్ ఫోల్‌లు, లైను ఏర్పాటు, జగనన్న కాలనీ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉపాధిహామీ కూలీ తదితర సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో అక్కడే చర్చించి, కొన్నింటిని పరిష్కరించారు. ప్రభుత్వం సచివాలయానికి కేటాయించిన ఎమ్మెల్యే నిధులతో మురుగునీటి కాలువలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపీడీఓ గంగయ్య, పంచాయతీ ఈఓ ఉదయ్‌కుమార్‌లను ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు, లైను సమస్యను గడువు కాలంలోపు పూర్తి చేయాలని ఏఈ ముజీబుర్ రెహ్మాన్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ సతీష్‌రెడ్డి, సర్పంచ్ వెంకటరెడ్డి, తహసీల్దారు భాగ్యలత, జేసీఎల్ కన్వీనర్ రెడ్డెప్ప, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్టీడీ హరి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంతృప్తికర స్థాయిలో వైద్యసేవలు

డీసీహెచ్‌ఎస్ డేవిడ్ సుకుమార్



వైద్యసేవలపై సమీక్షిస్తున్న డీసీహెచ్‌ఎస్ డేవిడ్ సుకుమార్, డీఎంహెచ్‌ఓ కొండయ్య

మదనపల్లె : ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నామని, ప్రజలకు పూర్తి సంతృప్తికర స్థాయిలో వైద్యసేవలందించేందుకు కృషి చేస్తున్నామని డీసీహెచ్‌ఎస్ డేవిడ్ సుకుమార్, డీఎంహెచ్‌ఓ కొండయ్య అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో జగనన్న ఆరోగ్య సురక్ష కింద అడ్మిట్ అయిన రోగుల వివరాలు, అందిస్తున్న సేవలపై మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్.పద్మాంజలిదేవితో కలిసి సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ సేవలను సద్వినియోగం చేసుకునేలా ప్రజలు తమ మొబైళ్లలో ఆరోగ్యశ్రీ, సిటిజన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మదనపల్లె డివిజన్‌లో పీహెచ్‌సీ స్థాయి చికిత్సలు అవసరమైన వారు పోగా, 1700 మందికి పై స్థాయి ఆస్పత్రి చికిత్స అవసరమైనట్లు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాల్లో గుర్తించామన్నారు. ఈ 1,700 మందికి మెరుగైన చికిత్సలు అందించాలని, ప్రత్యేకంగా క్యూ ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించామన్నారు. అంతేకాకుండా ఇక్కడ వీలు కాని చికిత్సలకు ఏయే ఆస్పత్రులకు రెఫర్ చేశారు? రోగుల ప్రస్తుత పరిస్థితులపై వివరాలు అడిగి నమోదు చేసుకున్నారు. మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఎంతమంది చికిత్సలు పొందుతున్నారో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎంఓ ప్రసాదరాజు, నర్సింగ్ సూపరిండెంట్ నాగశ్రీ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

కురబలకోట : ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మదనపల్లె పట్టణ సీఐ మహబూబ్ బాషా సూచించారు. బుధవారం విశ్వం డిగ్రీకళాశాలలో రోడ్డు సేఫ్టీ, సైబర్ నేరాలు, హెల్మెట్ ధరించడంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి, రామమూర్తి, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళకు ప్రమాద బీమా



రూ.2 లక్షల బీమా క్లెయిమ్‌ను అందజేస్తున్న ఎస్‌పీఎం రెడ్డిశేఖర్

పెద్దతిప్పసముద్రం : మండలంలోని నవాబుకోటకు చెందిన గోపరాజు సుబ్రమణ్యం, శశికళ దంపతులు. వీరికి శ్రీకాంత్ అనే ఒక్కగానొక్క కుమారుడు. సుబ్రమణ్యం కొన్నేళ్ళ క్రితమే మృతి చెందగా అవివాహితుడైన కుమారుడు శ్రీకాంత్ తల్లిని కంటికి రెప్పలా చూసుకునేవాడు. ఈ నేపథ్యంలో శ్రీకాంత్ ఈ ఏడాది మే 13న రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శ్రీకాంత్‌కు నవాబుకోటలోని పోస్టాఫీసులో పొదుపు ఖాతా ఉండటం, ప్రతి ఏడాది రూ.20ల చొప్పున ప్రమాద బీమా చెల్లించడం, నామినీగా తల్లి పేరు ఉన్న విషయం ఎవరికీ తెలీదు. ఈ విషయం బీపీఎంగా పని చేసే చరణ్‌కుమార్ మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ మాస్టర్ రెడ్డిశేఖర్‌కు తెలిపారు. మృతుడి తల్లిని పిలిపించి ఇన్సూరెన్స్ క్లెయిమ్‌కు అవసరమయ్యే అన్ని పత్రాలను సమకూర్చుకుని ప్రత్యేక చొరవతో వాటిని ఢిల్లీకి పంపారు. ఈ తరుణంలో బుధవారం కొడుకు మరణంతో ఒంటరిగా మిగిలిన శశికళ పొదుపు ఖాతాకు రూ.2లక్షల నగదు జమ అయింది.

ప్రజలకు ఉపయోగపడేలా ఉపాధి పనులు



ఇంకుడుగుంతను పరిశీలిస్తున్న ఉపాధి హామీ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఎస్‌పీఎం మహేశ్వర్‌రెడ్డి

కేవీపల్లె : ప్రజలకు ఉపయోగపడేలా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు కల్పించాలని ఉపాధి హామీ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఎస్‌పీఎం మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గోరంట్లపల్లెలో ఉపాధి హామీ పథకం ద్వారా దొరబాబు అనే రైతు రెండు ఎకరాల్లో సాగు చేసిన మామిడి మొక్కలను పరిశీలించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతను పరిశీలించారు. అనంతరం కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతుల కోరికమేరకు అవసరమైన పనులు కల్పించాలని సూచించారు. మామిడి సాగు చేసిన రైతులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధి ఏపీవో నాగరాజు, ఏఈ జి.వి. రమణ, మండల కోఆప్షన్ సభ్యులు సైపుల్లాఖాన్, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

రైతులు పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి చూపాలి

పీలేరు రూరల్ : పండ్ల తోటల పెంపకంపై రైతు లు ఆసక్తి చూపాలని ఉపాధి హామీ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఎస్.పి.ఎం. మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బు ధవారం మండలంలోని దొడ్డిపల్లె, రేగుళ్ల గ్రామా ల్లో జరుగుతున్న మామిడి చెట్ల పెంపకాన్ని పరిశీలించారు. ఉపాధి బాగుననాయని సంతృప్తి వ్య క్తం చేశారు. అనంతరం ఉపాధి కార్యాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోవాలన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చెరువులు, కుంటలు, కాలువలు, రైతులకు ఉపయోగపడే పనులు గుర్తించి గ్రామ సభల్లో ఆమోదించి ప్రతిపాదనలు పంపాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి ఏపీవో మహేశ్వర్, టీఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

పాపన్న గుప్త సేవలు చిరస్మరణీయం



మాట్లాడుతున్న రచయిత టీ.ఎస్.ఏ.క్రిష్ణమూర్తి

మదనపల్లె సిటీ : దేశ స్వాతంత్ర్యం కోసం పోటాలు చేసిన పాపన్న గుప్త సేవలు చిరస్మరణీయమని ప్రముఖ నవలా రచయిత టీ.ఎస్.ఏ.క్రిష్ణమూర్తి అన్నారు. స్థానిక సీటీఎం రోడ్డులోని శాఖ గ్రంథాలయంలో బుధవారం మదనపల్లెకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సరమరయోధుడు, సంఘ సంస్కర్త, నవలాకారులు ఎం.వి.పాపన్నగుప్తా 37వ వర్ధంతి సంస్మరణ సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ గాంధీతో కలిసి స్వాతంత్ర్యం కోసం కలిసి పని చేశారన్నారు. మదనపల్లెలో ఉద్యమం నడించిన ఘనత ఆయకే దక్కిందన్నారు. ఆకాశవాణి రిటైర్డు డైరెక్టర్ డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ పాపన్నగుప్త జీవిత విశేషాలను, ఆయన గురించి ప్రత్యేకంగా మెయిల్ పంపారు. దీన్ని గ్రంథాలయ అధికారి వసంతకుమారి చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎం.వి.మోహన్ గుప్తా, తిరుపతిరావు, ప్రభాకర్, వెంకటరమణారెడ్డి, వి.ఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

స్టాన్ ఫోర్డ్ సైంటిస్టుల జాబితాలో చోటు

కురబలకోట : మదనపల్లె దగ్గర అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ముగ్గురు ప్రొఫెసర్లు శివయ్య, మెహర్ కుల్కానీ, దిలీప్‌కు అరుదైన గౌరవం లభించింది. అమెరికాలోని ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ స్టాన్ ఫోర్డ్ తాజాగా ప్రకటించిన టాప్–2 సైంటిస్టుల జాబితాలో వీరికి చోటు దక్కినట్లు ప్రిన్సిపాల్ యువరాజ్ బుధవారం తెలిపారు. పరశోధన రంగంలో వీరు చేసిన కృషికి గాను ఈఘనత లభించినట్లు తెలిపారు. మిట్స్ కళాశాల అధ్యాపకులు ముగ్గురు ప్రపంచ వ్యాప్తంగా సైంటిస్టులుగా గుర్తింపు పొందడం గర్వకారణమని కరస్పాండెంట్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి అభినందించారు.

అమరజీవి త్యాగం స్ఫూరిదాయకం



అమరజీవి పొట్టిశ్రీరాము చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న వీసీకే నాయకులు

మదనపల్లె : అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగం స్ఫూరిదాయకం. దేశంలోనే మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఖ్యాతి పొందిందని వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీఎం.శివప్రసాద్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బాస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీటీఎం.శివప్రసాద్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం–సమానత్వం–కులనిర్మూలన లక్ష్యంగా అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త పొట్టిశ్రీరాములు అని కొనియాడారు. తెలుగు మాట్లాడేవారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుచేయాలని 56 రోజుల పాటు నిరాహారదీక్షలు చేసి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు అన్నారు. ఆయన త్యాగం, పోరాటం నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రజలు స్ఫూర్తి పొంది, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుకు మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలని పిలు పునిచ్చారు. వీసీకే పార్టీ, బాస్ నాయకులు ముత్యాలమోహన్, సొన్నికంటిరెడ్డెప్ప, ఆటోశ్రీరాములు, గిన్నెలమనోహర్‌రెడ్డి, రాయల్‌సూర్య, పెద్దపాలెం రవిశంకర్, బురుజురెడ్డిప్రసాద్, క్రాంతి, తెట్టుశ్రీనివాసులు, శ్రీకాంత్, హైదర్‌వలీ, వెంకటేష్, లక్ష్మీనారాయణ, చంద్ర పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

మదనపల్లె సిటీ : అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాల ఆవరణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భాష ప్రయుక్త రాష్ట్రాల సాధన కోసం ప్రాణ త్యాగాన్ని చేసిన పొట్టి శ్రీరాములు త్యాగాన్ని అందరికి ఆదర్శమన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీబీ పేషంట్ల దత్తత

రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక జిల్లా ఆస్పత్రిలో టీబీ పేషంట్లకు ఆరు నెలల పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు నరేంద్రకుమార్, కోశాధికారి అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టిశ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

పీలేరు రూరల్ : పొట్టి శ్రీరాములు త్యాగఫలితంగా దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందని రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు కూనా సత్యనారాయణశెట్టి అన్నారు. బుధవారం స్థానిక వారపు సంత వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని తెలిపారు. అనంతరం పొట్టిశ్రీరాములు త్యాగఫలితంగా 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్‌గా మారిందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్ గ్రేటర్, వాసవి కపుల్స్‌క్లబ్ నాయకులు బాలసుబ్రమణ్యం, అరవింద్‌బాబు, సుధీర్, రవికుమార్, సురేష్‌బాబు, జయచంద్ర, శివగణేష్, మహిధర్, శంకర్‌నాథ్, బాలాజి, సత్య, వంశీధర్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి త్యాగం మరువలేనిది

కురబలకోట : రాష్ట్ర అవతరణలో అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చాలా గొప్పదని ఎంపిపి బి. దస్తగిరి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి కొనియాడారు. కురబలకోటలో బుధవారం జరిగిన రాష్ట్ర దినోత్సవ వేడుకల్లో వారు మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రం నుండి అంధ్రప్రదేశ్‌ను వేరుచేయడంలో పొట్టి శ్రీరాముల పాత్ర ఎనలేనిదన్నారు. ఆయన ప్రాణ త్యాగం వల్ల ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలుగు వారు ఉన్నంత వరకు ఆయన పేరు ఎవ్వరూ మరువలేరన్నారు. త్యాగధనులను ఆదర్శంగా తీసుకుని ముందకు సాగాలన్నారు.

ఆదర్శప్రాయుడు అమరజీవి

కలకడ : ఆదర్శప్రాయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఎంపీపీ శ్రీదేవి, ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ లతీఫ్‌ఖాన్, ఏపీఓ చెన్నకేశవులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం

తంబళ్లపల్లె : మండలంలోని అన్ని పాఠశాలల్లోనూ బుధవారం ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. ఆంధ్ర ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు అందించిన సేవిలు, ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు తెలియజేశారు.

పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి



ఆర్‌బీకే సిబ్బందికి శిక్షణ ఇస్తున్న ఏడీఏ వై.వి. రమణరావు

పీలేరు : పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని ఏడీఏ వై.వి. రమణరావు అన్నారు. బుధవారం మండలంలోని రెడ్డివారిపల్లెలో రైతు రత్నశేఖర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆర్‌బీకే సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తన శుద్ధి చేసుకోవడం ద్వారా ముప్పకుళ్లు, వేరుకుళ్ల, వేరు పురుగు, విత్తన కుళ్లు వంటి వాటిని నిర్మూలించుకోవచ్చని తెలిపారు. గ్యాప్ సర్టిఫికేషన్ ఆఫీసర్ రవి మాట్లాడుతూ పొలంబడి రైతుల వద్ద నుంచి అన్నమయ్య ఎఫ్‌పీవో ద్వారా గ్యాప్ సర్టిఫికేషన్ ఇస్తున్నామని తెలిపారు. దీంతో రైతులు వ్యవసాయ ఉత్పత్తులకు అధిక ధరలు పొందవచ్చునని చెప్పారు. కేవీకే ఎస్ఎంఎస్ పీరూసాహెబ్, జిల్లా వనరుల కేంద్రం డీడీఏ సావిత్రి, ఏడీఏ ఎం.వి. శ్రీకాంత్, టీఏ కరుణాకర్‌రెడ్డి, ఏవోలు శ్రావణి, రమాదేవి, ఏఈవోలు నజీర్, అల్తాఫ్, ఇంద్ర, అనిత పాల్గొన్నారు.

పశు విజ్ఞాన బడిని సద్వినియోగం చేసుకోండి

రామాపురం : పశు విజ్ఞాన బడిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ (ఏహెచ్) మాలకొండయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కల్పనాయినిచెరువు గ్రామంలోని మూగిరెడ్డిగారిపల్లెలో పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో మాట్లాడుతూ పశువులు పట్ల జాగ్రత్తలు , మెలుకువలను రైతు సోదరులకు తెలియజేశారు. ప్రస్తుతం పశు సంవర్థకశాఖలో అమలులో ఉన్నటువంటి నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ గురించి వివరించారు. రైతు భరోసా కేంద్రంలో పశువైద్య సహాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, సేవలను సద్వినియోగం చేసుకోవాలని, పశువులకు తప్పకుండా డివార్మింగ్ మందులను త్రాగించాలన్నారు. పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో 34 ఆవులు, 12 ఏనుములు, 240 గొర్రెలు, మేకలకు వైద్యం అందించి పలు సలహాలు, సూచనలు అందించారు. అనంతరం కల్పనాయినిచెరువు రైతు భరోసా కేంద్రాన్ని, గువ్వల చెరువు పశువైద్యశాలను పరిశీలించారు.

క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే పర్యటన

పెద్దమండ్యం : పెద్దమండ్యంలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి గురువారం పర్యటిస్తారని ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక తెలిపారు. మండలంలో జరగుతున్న అభివృద్ధి పనులతో పాటు, త్వరలో జరగబోయే సామాజిక సాధికార బస్సుయాత్రపై ప్రజాప్రతినిధులతో సమీక్షిస్తారని తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగే కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు హాజరు కావాలని ఆమె కోరారు.

జిల్లా స్థాయి పోటీల్లో జెడ్పీ విద్యార్థిని ప్రతిభ

మదనపల్లె సిటీ : పోలీసు అమరవీరుల సంస్మరణా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో రాయచోటిలో జరిగిన జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలలో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని రయిసా అంజుం విశేష ప్రతిభ కనబరిచి తృతీయ బహుమతి గెలుచుకుంది. రూ.2 వేలు నగదు, ప్రశంసాపత్రం అందజేశారు. స్థానిక పాఠశాలలో బుధవారం రయిసా అంజుమ్‌ను ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

వాల్మీకిపురం : స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ అరుణమ్మ అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్ తెలిపారు. సమావేశానికి జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, అన్నిశాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

అంగళ్లు గ్రామ కార్యదర్శిగా శేషగిరి కుమార్



కురబలకోట : మండలంలో కీలక గ్రామమైన అంగళ్లు కార్యదర్శిగా శేషగిరికుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడున్న కార్యదర్శి ఎంటీజీ ప్రసాద్ పదోన్నతిపై గంగవరం బదిలీ అయ్యారు. అతని స్థానంలో కురబలకోట గ్రామ కార్యదర్శి శేషగిరి కుమార్‌ను నియమించారు.

సమష్టి కృషితో తప్పులులేని ఓటర్ల జాబితా



మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

పీలేరు : తప్పులు లేని ఓటర్ల రూపొందించడానికి సమష్టి కృషి అవసరమని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. గోపాలకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. చేర్పులు, మార్పులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారు చేయడానికి అధికారులు చురుగ్గా వ్యవహరించాలన్నారు.

వేకువజామునే పెన్షన్ల పంపిణీ

తంబళ్లపల్లె : మండలంలో అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో బుధవారం గ్రామవాలంటీర్ల ద్వారా వేకువజాము నుంచే లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ సురేంద్రనాథ్ తెలిపారు. మండలంలో అన్ని రకాల పెన్షన్ లబ్ధిదారులు 6,314 మందికి రూ.1.74,26,750లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గంగిరెడ్డిపల్లెలో గ్రామ సచివాలయ కన్వీనర్ మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ వలంటీర్‌లు పెన్షన్ పంపిణీ చేశారు.

96 శాతం పింఛన్లు పంపిణీ

కలకడ : మండలంలోని 16 పంచాయతీలలో 96 శాతం మందికి మొదటి రోజు పింఛన్లు, 16 శాతం మందికి బియ్యం పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ ప్రదీప్‌లు తెలిపారు. నిత్యవసర సరుకుల పంపిణీ ఆన్‌లైన్ సమస్యతో మందకొడిగా జరిగినా కార్డుదారులకు ఎండీయూ ఆపరేటర్లు అందుబాటులో ఉండి అందజేయాలన్నారు.

విద్యా ప్రమాణాలు పెంపొందించాలి



మాట్లాడుతున్న పత్తికొండ ఏపీఆర్ఎస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి

పీలేరు రూరల్ : గురుకుల పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించాలని పత్తికొండ ఏపీఆర్ఎస్ ప్రిన్సిపాల్ వై.ఎస్.శ్రీనివాసులురెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని తిరుపతి రోడ్డు మార్గంలో ఆంధ్రప్రదేశ్ బాలికల గురుకుల పాఠశాలను ఆయన అకస్మికంగా తనిఖీ చేసి గురుకుల పాఠశాల వసతులపై ఆరా తీశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పత్తికొండ గణిత ఉపాధ్యాయులు ఉమామహేశ్వర్‌రెడ్డి, స్థానిక ప్రిన్సిపాల్ లోకేశ్వరి, ఉపాధ్యాయునిలు సునీత, భార్గవి తదితరులు పాల్గొన్నారు.